

కొత్తపట్నం మండలం కైకాలవారిపాలెంలో వినాయకునికి గ్రామోత్సవం



ఒంగోలులోని రంగుతోటలో వినాయకుడిని దర్శనం చేసుకునేందుకు బారులుదీరిన భక్తులు



ఒంగోలు అంకమ్మపాలెం కృష్ణమందిరం వద్ద కేదార్‌నాథ్ ఆలయ సెట్టింగ్‌లో నాట్యధారిగా కొలువుదీరిన వినాయకుడు

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా..



రామ్‌నగర్ 4వ లైన్‌లో...



గుండ్లాపల్లిలో వినాయకునికి పూజలు చేస్తున్న ఉభయ దాతలు

మద్దిపాడు: వినాయకచవితి పర్వదినాన్ని ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఒంగోలు నగరంతో పాటు అన్ని మండలాల్లోని గ్రామాల్లో వాడవాడలా గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసి విశేష పూజలు నిర్వహించారు. ఒంగోలు నగరంలో పలు చోట్ల పెద్ద ఎత్తున సెట్టింగులతో విగ్రహాలు కొలువుదీరాయి. యువత పెద్ద ఎత్తున ఉత్సవాల్లో పాల్గొని మండపాలు సిద్ధం చేసి భారీగా గణనాథుని విగ్రహాలను ప్రతిష్ఠించారు. శుక్రవారం సాయంత్రం నుంచి విగ్రహాలు తీసుకురావడంతో మొదలైన సందడి శనివారం ఉదయం పత్రి సమకూర్చడం వరకూ సాగింది. ఉభయదాతలు, పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. మద్దిపాడు మండలంలోని నేలటూరివారిపాలెం, గురవారెడ్డిపాలెం గ్రామాలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు లక్షన్నర రూపాయలతో హైదరాబాదు నుంచి భారీ గణనాథుడి విగ్రహాన్ని తీసుకొచ్చారు. మండలంలోని ప్రతి గ్రామంలో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. మండపాల వద్ద ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీల సభ్యులు తెలిపారు.

నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు...

మద్దిపాడు మండలంలోని మల్లవరం రిజర్వాయర్ వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్సై శివరామయ్య తెలిపారు. విగ్రహాలు నిమజ్జనం చేసే చోట సిబ్బందిని నియమించామన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో చిల్లచెట్లను ఆదివారం తొలగించి చదును చేయించారు. రిజర్వాయర్ వద్ద బాణసంచా కాల్చరాదని భక్తులకు సూచించారు సోమవారం నుంచి నిమజ్జన కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, మల్లవరం రిజర్వాయర్ వద్దకు 40 విగ్రహాల వరకూ రావచ్చని ఆయన తెలిపారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

మైనంపాడులో హరిత వినాయకుడు...

చీమకుర్తి: సంతనూతలపాడు మండలం మైనంపాడు శ్రీరాములవారి దేవాలయంలో స్థానిక భక్తులు వినాయకచవితిని పురస్కరించుకుని శనివారం హరిత వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. బెంగళూరు నుంచి విగ్రహం తయారీకి ప్రత్యేకంగా మట్టి తెప్పించి తయారు చేశారు. విగ్రహం ఏర్పాటు చేసిన మండపాన్ని కూడా రకరకాల మొక్కలు, వేర్లతో అలంకరించి భక్తులకు ప్రత్యేక అనుభూతి కలిగించారు.

కొత్తపట్నం మండలంలో...

కొత్తపట్నం: మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇంటిబయటా గణనాథుని విగ్రహాలు ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పూజారులు వినాయకుని కథ చదివి వినిపించి విశేష పూజలు నిర్వహించారు. అల్లూరు, కొత్తపట్నం, ఈతముక్కల, మడనూరు, మోటుమాల, రాజుపాలెం, కె.పల్లెపాలెం, పాదర్తి, రంగాయపాలెం, గమళ్లపాలెం, ఆలూరు, గాదెపాలెం, గుండమాల, సంకువానిగుంట గ్రామాల్లో చలువ పందిళ్లు వేసి వినాయకచవితి పండగను ఘనంగా నిర్వహించారు. కై కాలవారిపాలెంలో వినాయకుడికి గ్రామోత్సవం నిర్వహించారు.

హరిహరక్షేత్రంలో పూజలు...

చీమకుర్తి: చీమకుర్తిలోని హరిహరక్షేత్రంలో కన్నెమూల మహాగణపతిస్వామి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు పాల్గొని పూజలు చేశారు. వినాయకచవితి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని సకల దేవతలకు పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించారు.



మద్దిపాడు మండలం నేలటూరివారిపాలెం, గురవారెడ్డిపాలెం జంట గ్రామాల్లో కొలువైన వినాయకుడి వద్ద భక్తులు



ఒంగోలు కొణిజేడు బస్టాండ్ సెంటర్‌లో...



నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద...





ఒంగోలు ద్వారకానగర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆంజనేయుడు, శ్రీరాముడు మధ్య వినాయకుడు, పూజలో పాల్గొన్న భక్తులు





ఒంగోలులోని చిపుకులవారివీధిలో వినాయకుడి విగ్రహం వద్ద శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణం, పాల్గొన్న భక్తులు



మల్లవరం రిజర్వాయర్ వద్ద నిమజ్జనాలకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్సై శివరామయ్య, వీఆర్‌ఓ దీపక్



చీమకుర్తి హరిహరక్షేత్రంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

క్లుప్తంగా

హీరో కృష్ణ ఆశయాలు కొనసాగిస్తాం



చిన్నారులతో కృష్ణ కళాపరిషత్ ప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది

ఒంగోలు టౌన్: సమాజ సేవలో ముందుండే హీరో కృష్ణ ఆశయాలను కొనసాగిస్తామని సూపర్‌స్టార్ కృష్ణ కళా పరిషత్ అధ్యక్షుడు జాలాది మోహన్ అన్నారు. ఆదివారం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో కృష్ణ అభిమానుల తరఫున పలువురు విద్యార్థినులకు ఉచితంగా గ్రంథాలయ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా జీవించిన హీరో కృష్ణ.. అందరివాడిగా మెలిగారని చెప్పారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం సినిమా రంగంలో కృష్ణతోనే మొదలైందన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడం, అక్రమాలను ఎదుర్కొనడం అనే ఆలోచనలకు కృష్ణ సినిమాలు ఊతమిచ్చాయన్నారు. ఆయన ఆలోచనలను నేటి తరానికి తెలియజేసేందుకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఉప పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, ఎం.శివకుమారి, అనిల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

గిద్దలూరు రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. పిడతల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణలో 'భారత రాజ్యాంగం ప్రాముఖ్యత' అనే అంశం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు ఆదివారం ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పిడతల రమేష్‌రెడ్డి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూషణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు కొండారెడ్డి, స్వరూపారెడ్డి, రామిరెడ్డి, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ ఫలితాలు అందరికీ చేరాలి



ఉద్యోగులను సన్మానిస్తున్న ఎంఈఎఫ్ నాయకులు

పొదిలి: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా సుదీర్ఘంగా పోరాటాల ద్వారా సాధించుకున్న వర్గీకరణ ఫలితాలు మాదిగ జాతికి అందరికీ చేరాలని మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి బిక్షాలు మాదిగ కోరారు. స్థానిక జూనియర్ కళాశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని ఆదివారం ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిక్షాలు మాట్లాడుతూ వర్గీకరణకు దారి తీసిన పోరాటాలు, అందరికీ చేరాలంటే చేయాల్సిన పనుల గురించి గ్రామాల్లో అందరికీ తెలిసేలా మాదిగ ఉద్యోగులు అవగాహన కల్పించాలన్నారు. అందరూ ఐక్యంగా కష్టపడటం, పోరాటాలు చేయడం ద్వారానే వర్గీకరణ సాధ్యమైందని మాదిగ ఉద్యోగ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు బొంత ఏసుదాసు మాదిగ అన్నారు. మాదిగలకు సంబంధించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. ఎంఈఎఫ్ కోశాధికారి జాలయ్య, ఏపీఎస్‌డబ్ల్యుఆర్‌ఈఐఎస్ జిల్లా కోఆర్డినేటర్ దుడ్డు జయ, తాళ్లూరి శేషయ్య, పొదిలి ఎంఈఎఫ్ యూనిట్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సేవా కార్యక్రమాలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని వివేకానంద కళాశాలకు చెందిన 1983–88 సంవత్సరాలకు చెందిన పూర్వ విద్యార్థులు గెట్ టు గెదర్ సందర్భంగా ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పాములూరు శ్రీనివాసరెడ్డి, గురువులు పి.నారాయణరెడ్డి కుమారుడు పిడతల సురేష్ రెడ్డి, టి.వెంకటరెడ్డిల సహకారంతో పి.ఆర్.కాలనీ సమీపంలోని సంజీవని అనాథ ఆశ్రమానికి, కొంగలవీడురోడ్డులోని అమ్మ ఆశ్రమం, రాచర్ల రోడ్డులోని మానసిక వికలాంగుల పాఠశాలలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఆశ్రమం పరిసరాల్లో మొక్కలు నాటారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో గర్భిణులకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తులసిబాబు, కె.పి.కాశయ్య, అలసందలపల్లె శ్రీనివాసులు, సీహెచ్.ప్రభాకర్, పోలయ్య, పిచ్చిరెడ్డి, గురవయ్య, జయరాంపురానికి చెందిన కాశయ్య, బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.6,01,831

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన ఆదాయం శనివారం రూ.6,01,831 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. కుంకుమార్చన రూ.18,960, తలనీలాలు రూ.21,275, ప్రత్యేక దర్శనం రూ.1,14,100, లడ్డూ ప్రసాదాలు రూ.1,47,825.. అన్నదానం రూ.2,69,265, రూమ్ అద్దెలు రూ.12,990 కలిపి రూ.6,01,831 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు.

బైక్‌ను ఢీకొన్న కారు

● భార్యాభర్తలకు గాయాలు

వలేటివారిపాలెం: కారు, బైక్ ఢీ కొనడంతో భార్యభర్తలకు గాయాలైన సంఘటన మండల కేంద్రమైన వలేటివారిపాలెం నేషనల్ హైవే 167 బి పై ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు పొన్నలూరు మండలం తిమ్మపాలెం గ్రామానికి చెందిన ఎస్. పెద్దిరెడ్డి, భార్య అజిత వలేటివారిపాలెం గ్రామానికి బయలుదేరారు. హైవే రోడ్డు దాటే సమయంలో కందుకూరు నుంచి పామూరు వెళుతోన్న కారు వేగవంగా వచ్చి బైక్‌ను ఢీ కొనడంతో బైక్‌పై ఉన్న భార్యభర్తలు కిందక పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహన సిబ్బంది క్షతగాత్రులను కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.

ముగ్గురు ఉపాధ్యాయులకు బెస్ట్ టీచర్ అవార్డులు

రాచర్ల: మండల కేంద్రమైన రాచర్ల స్పందన స్కూల్ పనిచేసే ముగ్గురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు వచ్చినట్లుగా ఆ స్కూల్ మేనేజింగ్ డైరక్టర్ పేర్ల సుధీర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్కూల్‌లో పనిచేస్తున్న డి.ద్రావిడ్, దూదేకుల ఖాదర్‌బి, ఎ.లక్ష్మి అనే ఉపాధ్యాయులు ఒంగోలులోని ఎన్‌టీఆర్ కళాక్షేత్రంలో ఉత్తమ అవార్డులను తీసుకున్నట్లుగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో గిద్దలూరు వినూత్న మేనేజింగ్ డైరక్టర్ అచ్చుకట్ల ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

మార్కాపురం: పట్టణ శివారులోని ఎస్టేట్ వద్ద ద్విచక్రవాహనం ఢీకొన్నఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్సై సైదుబాబు తెలిపిన వివరాల ప్రకారం..ఎస్టేట్‌లో నివాసం ఉండే మొఘల్ రిజ్వాన్ ఆలీబేగ్ తన తన నివాసం సమీపంలో చికెన్‌షాపుముందు నిలబడి ఉండగా గొట్టిపడియ గ్రామానికి చెందిన నవయ్య తన మిత్రులతో కలిసి బైక్‌పై వెళ్తూ పక్కనే ఆగి ఉన్న ఆలీబేగ్‌ను ఢీకొట్టడంతో ఆలీబేగ్‌కు, నవయ్యకు కూడ తీవ్ర గాయాలయ్యాయి.ఇద్దరిని చికిత్స నిమిత్తంఒంగోలు తరలించినట్లు ఎస్సై వివరించారు.

ద్విచక్ర వాహనం ఢీకొట్టి మహిళకు తీవ్రగాయాలు

కంభం: ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొని ఓ మహిళకు తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం కందులాపురం రోడ్డులో జరిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని నడింపల్లి గ్రామానికి చెందిన గోపిశెట్టి భవాని శనివారం వినాయక చవితి పండుగకు తన భర్తతో కలసి రాచర్ల మండలం నుంచి సొంతూరుకు వచ్చింది. శనివారం పండుగ చేసుకొని, ఆదివారం గ్రామోత్సవం కార్యక్రమం చూసుకొని తిరిగి భర్తతో కలసి ద్విచక్రవాహనం పై వెళ్తుండగా కందులాపురం రోడ్డులోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం సమీపంలో ఎదురుగా వస్తున్న ఓ ద్విచక్ర వాహనదారుడు మద్యం మత్తులో ఢీకొట్టడంతో భవాని చెయ్యి విరగడంతో పాటు నడుముకు తీవ్రగాయాలయ్యాయి. భర్తకు స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తీసుకెళ్లారు.

100 మందికి వైద్య పరీక్షలు



శిబిరంలో పరీక్షిస్తున్న డాక్టర్ తాజ్‌ఉద్దీన్

మార్కాపురం టౌన్: పట్టణంలోని నాగులవరం రోడ్డులోని మీనామసీదు ఎదురుగా ఉన్న డాక్టర్ తాజ్ ఆయుర్వేద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 100 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ తాజ్‌ఉద్దీన్ ఉల్‌హాక్ తెలిపారు. మోకాల నొప్పులు, కీళ్ల, నడుము నొప్పులు, మెడ నొప్పికి, సోరియాసిస్, వెన్నుముక సమస్యలకు చికిత్స అందించినట్లు తెలిపారు.

అక్షర జ్ఞానంతో సంపూర్ణ వెలుగులు

పొదిలి: అక్షర జ్ఞానంతో సమాజంలో సంపూర్ణ వెలుగులు ప్రసరితమవుతాయని వయోజన విద్య పూర్వ రాష్ట్ర సంయుక్త సంచాలకుడు తాటిపర్తి గోపాలరెడ్డి అన్నారు. 58వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఆదివారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించారు. తొలుత వయోజన విద్య సిబ్బంది, పర్యవేక్షకులు, బాలికలతో ర్యాలీ నిర్వహించారు. అందరికీ విద్య అనే నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం గోపాలరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అంతరాలు తొలగిపోవాలంటే అందరూ అక్షరాస్యులు కావాలన్నారు. డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా ఉపసంచాలకుడు పి.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఏపీఓ సురేఖ, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలకు అండగా ఉంటా

ఒంగోలు: ప్రైవేటు పాఠశాలలకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉండి పరిష్కరిస్తానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. స్థానిక ఎన్‌టీఆర్ కళాక్షేత్రంలో ఆదివారం ఏపీ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (అపుస్మా) నిర్వహించిన ఉత్తమ టీచర్ల అవార్డు ఫంక్షన్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలను అనేక సమస్యలతో నడుపుతున్నారని, అలాంటి వారికి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. అనంతరం జిల్లాలోని 8 నియోజకవర్గాల నుంచి 250 మంది టీచర్లను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సత్కరించారు. కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షుడు కొల్లా మాధవరావు, గౌరవాధ్యక్షుడు బొడ్డు హనుమంతరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏపీ సుబ్బారావు, జిల్లా కార్యదర్శి మల్లికార్జునరావు, కోశాధికారి ఎంవీ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడు రంగస్వామిరెడ్డి, సంయుక్త కార్యదర్శి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, మల్లికార్జునరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వినాయకచవితి రహస్యాలు పుస్తకావిష్కరణ

చీమకుర్తి: వినాయకచవితి రహస్యాలు పుస్తకాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శనివారం ఆవిష్కరించారు. చీమకుర్తికి చెందిన జ్యోతిష్య వాస్తు సిద్ధాంతి, స్వర్ణ పతక గ్రహీత ఆచార్య రాఘవేంద్ర వినాయక రహస్యాలు పుస్తకాన్ని రచించగా, చీమకుర్తికి చెందిన డాక్యుమెంట్ రైటర్ మందపాటి శ్రీనివాసరావు ఆ పుస్తకాన్ని ముద్రించారు. సనాతన ధర్మం గొప్పదనాన్ని చాటుతూ రోజురోజుకూ అంతరించిపోతున్న మానవ విలువలను తెలియజేసేందుకు వినాయచవితి రహస్యాలు పుస్తకం దోహదపడుతుందని మందపాటి శ్రీనివాసరావు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మందపాటి శ్రీనివాసరావు, రాఘవేంద్ర, కొండవీటి వడ్డికాసులు, స్థానికులు పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.50 లక్షల విరాళం

ఒంగోలు సెంట్రల్: విజయవాడ వరద బాధితులకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఆయన సోదరులు శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్యప్రకాశరావులు ఆదివారం విజయవాడలో సీఎం చంద్రబాబును కలిసి రూ.50 లక్షల విరాళం అందించారు. అదేవిధంగా ఒంగోలుకు చెందిన శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ రూ.10 లక్షల విరాళాన్ని సీఎం చంద్రబాబును కలిసి అందించారు.